రాష్ట్రంలో మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం

అరకు పార్లమెంట్, పాడేరు శాసనసభలలో విజయం సాధిస్తాం : ఎంపీపీ అనుష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం మరో మారు అధికారంలోకి రావడం ఖాయమని ఎంపీపీ కోరాబు అనుష దేవి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ జూన్ 4న వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో వైకాపా అరకు పార్లమెంట్, పాడేరు శాసనసభ లలో గుమ్మ తనుజా రాణి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు లు విజయం సాధించబోతున్నారన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలే వైకాపా అభ్యర్థుల విజయానికి దోహద పడతాయన్నారు. వైకాపా ప్రభుత్వానికి ఒక్కసారి అవకాశం ఇస్తే స్వాతంత్రం వచ్చిన 70 ఏళ్లలో పాలించిన ప్రభుత్వాల కంటే, గడచిన ఐదేళ్లలో సచివాలయ,

వాలంటీర్ వ్యవస్థల ద్వారా రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. చిన్న వయస్కుడు అయినప్పటికీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో ఆలోచించి ప్రతి కుటుంబానికి మేలు చేశారన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో సంక్షేమ పథకాలు అందని కుటుంబం అంటూ ఏదీ లేదన్నారు. అటువంటి సుపరిపాలన అందించిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా వైకాపా అభ్యర్థులను గెలిపించుకునేందుకు చిత్తశుద్ధితో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేశారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దశలో జూన్ 4న వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో అరకు పార్లమెంట్ అభ్యర్థిని గుమ్మ తనుజా రాణి, పాడేరు శాసనసభ అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వర రాజులు అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని, మరో 15 రోజులలో మళ్లీ వైకాపా ప్రభుత్వం మరో మారు అధికారం చేపట్టడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

150 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-రంపచోడవరం : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ వారి అధ్వర్యంలో రంపచోడవరం శివారు సిరిగిండల పాడు లో ఆదివారం నిర్వహించిన వైద్య శిభిరం సుమారు 150 మంది వైద్య సేవలు పొందినట్టు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో డా టి.వి.సుబ్బారావు, డా. దాసరి ఉమమహేష్. డా.రాయుడు శ్రీనివాస్ డా.ఎస్. సంపత్ కుమార్ పాల్గొని సుమారు వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో అవసరం అయిన వారికి 53మందికి రక్తపరీక్షలు, 07 గురికీ థైరాయిడ్ పరీక్షలు, 12 మందికి ఫిజియథెరపీలు, 20మందికి ఎక్స్ రే లు, ఇద్దరికీ ఇసీజీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ పేర్కొన్నారు . ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

ఘనంగా సుందరయ్య 39వ వర్ధంతి

విశాలాంధ్ర-వి.ఆర్. పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని రేఖపల్లి సిపిఎం కార్యాలయం నందు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆ పార్టీ మండల నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సోయం చిన్నబాబు జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తను నమ్ముకున్న సిద్ధాంతాల కోసం అహర్నిశలు పాటుపడిన ఆదర్శవంతుడు మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులి సంతోష్ కుమార్ సోడి మల్లయ్య ప్రకాశరావు. లక్ష్మణరావు కార్యకర్తలు కె .వెంకటరమణ జీ. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

హింసాత్మక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు : సిఐ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు ఆదివారం మండలంలోవున్న అన్నీ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన సార్వత్రిక ఎన్నికలు ఫలితాలు వెలువడునున్న కారణంగా ఎన్నికల కోడ్, 144 సెక్షన్ అమలలో ఉన్నందున ఎక్కడ ఎటువంటి అల్లర్లు, గొడవలకు తావులేకుండా ప్రజలందరూ సంయమనం పాటించాలని తెలియపరిచారు,ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున కౌంటింగ్ అనంతరం సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిషేధమని, ఎవరైనా గ్రామాల్లో అల్లర్లు, హింసాత్మక ఘటనలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి ఎస్సై వెంకయ్య, జడ్డంగి ఎస్సై రఘునాదరావు, వైసీపీ, టిడిపి, జనసేన, సీపీఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సీలేరులో ఎడతెరపి లేని వర్షం

విశాలాంధ్ర-సీలేరు : గూడెం కొత్తవీధి మండలం సీలేరులో ఆదివారం మధ్యాహ్నం నుండి ఎడతెరవి లేని వర్షం కురుస్తోంది. సీలేరులో ఈరోజు సంత కావడంతో వ్యాపారులు, ప్రజలు తీవ్ర అసౌకర్యంకు గురయ్యారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన వర్షం సాయంత్రం వరకు కురుస్తూనే ఉంది. అయితే వేసవితో అల్లాడిపోతున్న ఈ ప్రాంత ప్రజలు కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు.

కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ గిరిజన యువకుడు మృతి

విశాలాంధ్ర-చింతపల్లి : గృహంలో మంచంపై నిద్రిస్తూ నిద్రమత్తులో కిందపడి తలకు తీవ్ర గాయమైన వరికోటి శ్రీనుబాబు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి నిద్రమత్తులో మంచం పైనుంచి కింద పడి తలకు తీవ్ర గాయం అయ్యిందని, గాయం అయిన శ్రీనుబాబు ను కుటుంబ సభ్యులు హుటాహుటీన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు ప్రధమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆక్కడ వైద్యాధికారుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో శ్రీనుబాబు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు కావడంతో బౌడ గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. శ్రీను బాబు స్వగ్రామం బౌడలో సోమవారం అంత్రక్రియలు నిర్వహించబడునని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఫైల్ ఫొటో

పక్కదారి పట్టిన పార్టీ నిధులు...

స్వప్రయోజనాలకు స్వాహా.....

విశాలాంధ్ర-రంపచోడవరం : ఇదేళ్ల కో సారి వచ్చే ఎన్నికలు నిలబడిన అభ్యర్థికి ఇల్లు గుల్ల అవుతుంటే ఆ పార్టీలో కొందరికి కాసుల వంటగా మారింది . రంపచోడవరం నియోజకవర్గం లో జరిగిన 2024 శాసనసభ ఎన్నికల్లో 11 మండలాల్లో ఎలక్షన్ లావాదేవీలు అన్నీ పార్టీ నిధులతో జరిగాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం భావించవచ్చు.కానీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థలో భాగంగా నియోజకవర్గ ఇంచార్జీలు పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇంచార్జీలు ఏజెంట్లుకు ఇచ్చే నిధులు పదవీగల వాళ్లు నిధులపై కొందరు ఆధిపత్యాన్ని చేజిక్కించుకుని నిధులను స్వప్రయోజనాలకు పక్కదారి పట్టించినట్టు గుసగుసలు విన్పిస్తున్నాయి. అందుకు దేవీపట్నం మండలమే ఒక ఉదాహరణ. పైన ఉదాహరించిన పదవులు ఉన్నవారు పార్టీ సొమ్ము తీసుకువచ్చి ఇటు కార్యకర్తలు కానీ అటు ఓటర్ మహాశయులకు కానీ చేర్చకుండా వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. దేవీపట్నం మండలంలో బిజెపి తరవున గోకవరం వాస్తవ్యులు దార్మిక సంస్థల అధ్యక్షులు కడబాల శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి కొత్త పెల్లి గీత బాధ్యత పెట్టడంతో వారు ఇటు ఎంపీ అభ్యర్థిని అటు ఎమ్మెల్యే అభ్యర్థిని గెలుపు కోసం ఎన్డీఏ కూటమి కార్యకర్తలను కలుపుకొని పనిచేశారు.ఆ కృషిలో భాగంగా 14 పంచాయతీల్లో ఎన్ డి ఏ కార్యకర్తలు అందరిని కలుపుకొని వారి సొంత సొమ్ము ను కార్యకర్తల ఓటు వేయటానికి ఇచ్చి పార్టీ విజయానికి కృషి చేశారు. అంతే తప్ప తెలుగుదేశం పార్టీ ఇచ్చిన నిధులతో కాదు. దేవీపట్నం మండలంలో పార్టీ అధ్యక్షులు గాని క్లస్టర్ ఇంచార్జ్ గాని మీడియా కోఆర్డినేటర్ కానీ భూతి ఇంచార్జీలు గాని తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పార్టీ ఫండ్ ను పార్టీ గెలుపు కోసం వెచ్చించలేదనే విషయం పై బాహాటంగానే విమర్శలు విన్పిస్తున్నాయి.ఇటీవల జరిగిన ఎన్నికలలో దేవీపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీ మనుగడ సాధించిందంటే అది కంబాల శ్రీనివాసరావు దయాదాక్షిణ్యలతోనే అని ప్రతి కార్యకర్త ముక్త కంఠం తో మాట్లాడుకుంటున్న మాట. 2019లో ఎమ్మెల్యే ఎలక్షన్ లో సైతం దొంగ లెక్కలు కట్టి ప్రతి కార్యకర్త పైన కొత్త ఖాతా లు నమోదు అయ్యాయి. అయితే కొందరు 2024వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో జరిగిన పార్టీ నిధుల లెక్కల్లో కూడా మా పేర్లపై దొంగ లెక్కలు కానీ నమోదు చేసినట్లయితే ఆ లెక్కలకు ఆ డబ్బులకు మాకు ఏ విధమైన సంబంధం లేదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు చెబు తున్నారు.మరొక విషయం ఏంటంటే ఎన్నికలలో కనీసం పాత్రికేయులను పట్టించుకోని పార్టీ నాయకులు భారీగా నగదు ఇచ్చినట్టు లెక్కల్లో చూపటం మరింత ఆశ్చర్యం గొలుపే విషయం గా మారింది. దేవీపట్నం మండలంలో డబ్బులు లావాదేవీలు ముగ్గురు వ్యక్తులు మాత్రమే జరిగాయని ఆ లెక్కలకు వారే బాధ్యత వహించాలని టిడిపి లో పలువురు చెబుతున్నారు . అయితే దేవీపట్నం మండల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ల కార్యకర్తలు నాయకులు కంబాల శ్రీనివాసరావుకి వారి బృందానికి తెలుగు తమ్ముళ్లు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

వైభవంగా సత్యనారాయణ స్వామి తిరు కల్యాణం

విశాలాంధ్ర-ఎటపాక : యటపాక మండలం చోడవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవోపేతంగా జరిపారు. కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అర్చక,పురోహితులు సౌమిత్రి నారాయణా చార్యుల నేతృత్వంలో శిష్య బృందం చే స్వామి,అమ్మవార్ల కళ్యాణం అత్యంత వైభవంగా జరగ్గా భక్తులు తిలకించి తరించారు. ఉమ్మడి భద్రాచలం డివిజన్,బూర్గంపాడు,కుక్కునూరు, వేలేరుపాడు మండలాల తో పాటు,సరిహద్దు ఛత్తీస్ ఘడ్,ఒడిస్సా ప్రాంత భక్తులూ ఈ కళ్యాణోత్సవానికి హాజరై దేవేరులను దర్శించుకున్నారు. కళ్యాణోత్సవం అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ గావించారు. అలాగే సాయం వేళ కళ్యాణ మూర్తులచే గ్రామోత్సవం నిర్వహించారు. సోమవారం సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రతాలు జరగనుండగా మరుసటి రోజు చక్ర తీర్థం ఉత్సవం జరగనుంది.కాగా కళ్యాణ ఉత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గని రీతిలో ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసారు.

విశాలాంధ్ర

విలేకరులు కావలెను

కావాల్సిన ప్రాంతం : కొయ్యూరు

సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి

7989138129,7386603589

పంట కాలువలో పసికందు మృతదేహం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణానికి ఆనుకొని కొత్తవలస వద్ద ఉన్న జంఝావతి పంట కాలువలో ఆదివారం ఉదయం పసికందు మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటన ను చూసిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించగా జంఝావతి కాలువలో ఆడ శిశువు మృదేహంగా గుర్తించారు. ఈ విషయంపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని పట్టణ పోలీసులు తెలియజేశారు.

బస్సును ఢీకొన్న కారు

కారులో ఉన్న వారికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : ఆగివున్న ఆర్టీసీ బస్సును కారు ఢీకొనడంతో కారులో ఉన్న వారికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం అడ్డాపుశిల గ్రామం జాతీయ రహదారి వద్ద పార్వతీపురం డిపో నుండి ఇటిక, నాగూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పాసింజర్ లను ఎక్కించుకోవడం కోసం ఆగింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న నానో కారు అదుపు తప్పి బస్సును బలంగా ఢీ కొట్టింది. ఈసంఘటనలో కారులో ఉన్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. పార్వతీపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది.

23న జాబ్ మేలా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 23వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబేళాలో నిట్, ఐసిఐసిఐ బ్యాంక్,హెచ్.డి.బి ఫైనాన్షియల్ సర్వీసెస్, డెక్కన్ కెమికల్స్, ఫాక్స్కాన్, ఆల్గామ్, దైకి అల్యూమినియం ఇండస్ట్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డిక్సాన్, కె.ఎస్.హెచ్, ఇసుజు మోటార్స్, హెూండాయ్ మోబీస్, ఇన్నిలూమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో రిలేషన్ షిప్ మేనేజర్, ట్రైనీ, బిజినెస్ ఎగ్జిక్యూటివ్, టెక్నిషియన్ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, ఏదైనా డిగ్రీ, బి. టెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు వయసుగల అభ్యర్థులు అర్హులని తెలిపారు.ఈ ఇంటర్వ్యూలో అర్హత సాధించిన వారికి నెలకు రూ.12,000/- నుండి రూ. 25,000/- వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 23వ తేదీ గురువారం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్ లతి హాజరుకావాలని కోరారు.మరిన్ని వివరాలకు సెల్ 9440127517 సంప్రదించాలన్నారు.

కామ్రేడ్ పుచ్చలపల్లికి ఘన నివాళులు

విశాలాంధ్ర-సీతానగరం : ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం నాడు ఏర్పాటుచేసిన కార్యక్రమంసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోసిపిఎం పార్టీ జిల్లా నాయకులు రెడ్డిలక్షుం నాయుడు,సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణలు మాట్లాడుతూ విశాలాంధ్రలో ప్రజారాజ్యం పుస్తకంలో ఏడు దశాబ్దాల కిందటనే రాష్ట్ర అభివృద్ధి గురించి సరైన విశ్లేషణ చేశారని ,ఆమార్గం నేటికీ అనుసరినియంగా ఉన్నదన్నారు.1913మే 1న జన్మించిన సుందరయ్య తన యావత్తుజీవితాన్ని పేదలకి ,కష్టజీవులకి అంకితం చేశారన్నారు.వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో రధసారదుల్లో ఆయన ఒకరని తెలిపారు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమం నిర్మించడంలో కీలకపాత్రను పోషించారన్నారు.పిన్న వయసులోనే కులవివక్షతకు వ్యతిరేకంగా నిలబడి పోరాడారని, మతోన్మాదం రాజకీయాలు పెట్రేగి పోతున్న ,నేటి రాజకీయ పరిస్థితుల్లో సుందరయ్య స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. నిజాం పాలనను వ్యతిరేకించడానికి కమ్యూనిస్టు ఉద్యమంలో చేరాడని,ఎర్ర వీరుడని, ప్రజా సేవకు నిబద్ధుడై పిల్లలను కూడా కనలేదని, చట్టసభలకు సైకిల్ పై వెళ్లిన నిరాడంబురుడని తెలిపారు. నిస్వార్ధంగా సేవ చేసి చరిత్రలో నిలిచారన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులునారాయణరావు, కృష్ణ,అప్పారావు, గౌరు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ వరకు ప్రజలు సంయమనం పాటించాలి : సీఐ రవికుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: జూన్ 4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ వరకు ప్రజలు సంయమనంనుపాటించి శాంతిభద్రత లకు విఘాతం కల్పించవద్దని పార్వతీపురం గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రవికుమార్ ఆదివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు. ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా ముగిసాయన్నారు. ఈఎన్నికలకు సహకరించిన తరహాలో జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరగనున్నందున అప్పటివరకు కూడా ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని కోరారు. సర్కిల్ పరిధిలోని పార్వతీపురం, సీతానగరం, కొమరాడ, బలిజిపేట మండలాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల పూర్తయ్యాక కూడా గ్రామాల్లో ప్రతిరోజు సమావేశాలు నిర్వహించి శాంతి పద్ధతులపై అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , రిటర్నింగ్ అధికారి హేమలత , ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఇప్పటికే నమోదు చేసిన బైండోవర్ వ్యక్తులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారుల ఆదేశాలు మేరకు ఎన్నికల కౌంటింగ్ వరకు అన్ని గ్రామాల్లో 24గంటల పాటు నిఘా పెట్టామని తెలిపారు. గ్రామాల్లో గొడవలకు ఎవరైనా ప్రేరేపిస్తే తగు చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎన్నికలకు సహకరించి నట్లే, కౌంటింగ్ వరకు కూడా పూర్తి సహకా రాన్ని అందించి శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిరంతరం అన్ని గ్రామాలలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా వాహనాల తనిఖీలు కూడా ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ జరిగే వరకు శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. సిబ్బందికి సెలవులు కూడా లేవని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ఎస్ఐలు ప్రతీ రోజూ గ్రామాల్లో సమావేశాలు నిర్వహణ, వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సుందరయ్య బాటలోనే ప్రజా పోరాటాలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: సుందరయ్య బాటలోనే ప్రజా పోరాటాలను చేయడం జరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. సుందరయ్య 39 వర్ధంతి సభలో సమావేశాలు పార్వతీపురం మండలం తాన్నవలస, కొత్తవలస, పట్టణం లో సుందరయ్య భవనంలో, మూడో వార్డు వివేకానంద కాలనీలో సుందరయ్య వర్ధంతి సభలు నిర్వహించారు.సుందరయ్య భవనంలో పట్టణ కార్యదర్శి గొర్లెల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన జరిగిన వర్ధంతి సభలో గంగాపురం పంచాయతీ తాన్న వలసలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బంటు దాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం. కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ సుందరయ్య ఆశయాలు, కర్తవ్యాలు కష్టజీవులు కార్మికులు గిరిజనులకి ప్రజలకి సేవ చేయటంలో కమ్యూనిస్టులు ప్రజల్లో కలిసిపోయే విధానాన్ని పార్టీలో ప్రారంభించిన ధీరోదాతులు, ప్రజా సేవకులు పోరాట యోధులు సుందరయ్య అని కోనియాడారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం నిర్మించాలని పట్టుదలతో అన్ని వర్గాలని కలుపుకొని ప్రజా ఉద్యమాల్ని సమైక్య, భాష ప్రయోక్త రాష్ట్రాన్ని ఏర్పాటుకు పనిచేసారు ఇప్పటికీ సుందరయ్య బాటే ఆంధ్ర రాష్ట్రానికి నేటికీ అదిఅనుసరణీయం అన్నారు. కార్యకర్తలను నాయకులు తయారు చేశారు. పువ్వు పుట్టగానే పరిమళించి నట్లు ఐదు సంవత్సరాల వయసులోనే తన గ్రామంలోని కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు సహపంక్తి భోజనాల్లో దళితులు నిమ్న జాతులకు వేరేగా పెట్టడాన్ని

తన ఇంటి నుండే తిరుగుబాటు చేశారు వారితో కలిసే భోజనం చేశారు. అప్పటినుండే పోరాట పందాలు ఎంచుకొని భారత దేశంలో ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమాన్ని, సిపిఎం పార్టీ నిర్మాణాన్ని చేపట్టారు ప్రజలకు సేవ చేయటమే విప్లవకారులు వృత్తిగా ఉండాలి అని సుందరయ్య కోర్కె దానిని మనమంతా అమలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం పట్టణ నాయకులు, మండల నాయకులు బంకురు సూరిబాబు, రెడ్డి శ్రీదేవి, సంచాన ఉమా, కృష్ణ సంఘాల నాయకులు, ఎం వెంకట్రావు, పి రాము, వరలక్ష్మి , భాషా, జి సింహాచలం,కె. రామస్వామి లక్ష్మణరావు, బలరాం పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల సంస్మరణ దినం

విశాలాంధ్ర-బెలగాం : ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవి/ఎయిడ్స్ వలన మరణించిన వారి స్మృత్యర్థం మరియు హెచ్ఐవి/ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ ప్రతీ సంవత్సరం మే నెల 3వ ఆదివారం క్రొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. హెచ్ఐవి/ఎయిడ్స్‌తో చనిపొయినవారిని గుర్తు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ, సంఘీభావం తెలియజేద్దాం మరియు వారి కుటుంబ సభ్యుల భాదను నయం చేద్దాం అనే నినాదంతో అంతర్జాతీయ ఎయిడ్స్ క్రోవ్వోత్తుల సంస్మరణ దినం పార్వతీపురం ఎన్జీఓ హెూం వద్ద ఆదివారం సాయంత్రం మౌన ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఐవి/ఎయిడ్స్ తో మరణించిన వారికి అంజలి ఘటించారు. ఈసందర్భంగా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డా. ఎం. వినోద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులందరికీ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వాటిని వినియోగించుకోవాలని, హెచ్ఐవి శాతం తగ్గాలని ఎ.ఆర్.టి మందులు సరిగ్గా వాడితే జీవిత కాలం పెంచుకోవచ్చని తెలిపారు. సిడి4 కౌంట్ మిషన్ పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, ప్రజలలో హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన పెరిగిందని తెలిపారు. ఎపిడమియాలజిస్ట్ డా. సుధీర్ మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల జాగ్రత్త వహించాలని, తప్పక పరీక్షలు చేసుకోవాలని అన్నారు. జిల్లా పర్యవేక్షకుడు ఎన్. సాక్షి గోపాలరావు మాట్లాడుతూ హెచ్ఐవి వచ్చే అన్ని మార్గాలను ఆపి వేయాలని ప్రజలందరూ అవగాహనతో ఉండాలని కోరారు. జిల్లాలో ఎన్జీఓల

సహాయ సహకారాలను కొనియాడారు. నెట్వర్క్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులకు క్షేత్ర స్థాయిలో నిరంతర సేవలు అందిస్తున్న సిబ్బందికి సత్కరించారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ దాతల సహకారంతో పౌష్టికాహారం, దుప్పట్లు అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, విజయ పాజిటివ్ నెట్ వర్కు సిబ్బంది, పాజిటివ్ నెట్వర్కు వైడిఓ స్వచ్ఛంద సంస్థ , లింకు వర్కర్లు (చైల్డ్ పండ ఇండియా), వైఆర్.జి కేర్, ఐసిటిసి, ఎఆర్.టి, డిఎస్ఆర్.సి సిబ్బంది పాల్గొన్నారు.

జింకిభద్రలో బావుల పరిశుభ్రత

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం, జింకిభద్ర గ్రామంలో వేసవి నీటిఎద్దడి దృష్ట్యా నిరుపయోగంగా ఉన్న బావులను పరిశుభ్రం చేసి ఆయా బావులలో నీటిని ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు స్థానిక వివేకానంద యువజన సంఘం యువకులు నడుంబిగించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో పలు బావులను శుభ్రం చేశారు. అదే విధంగా మిగతా బావులను కూడా శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. దీని పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

సుందరయ్య 39వ వర్ధంతి సభలు

విశాలాంధ్ర-బెలగాం : సుందరయ్య 39వ వర్ధంతి సభలు, సమావేశాలను పార్వతీపురం మండలం తాన్నవలస, కొత్తవలస, బెలగాంలోని సుందరయ్య భవనంలో, మునిసిపాలిటీలోని మూడో వార్డు వివేకానంద కాలనీలో శనివారం నిర్వహించారు. సుందరయ్య భవనంలో పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ అధ్యక్షతన, గంగాపురం పంచాయతీ తాన్నవలసలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బంటు దాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ సుందరయ్య ఆశయాలు, కర్తవ్యాలు కష్టజీవులు కార్మికులు గిరిజనులకి ప్రజలకి సేవ చేయటంలో కమ్యూనిస్టులు ప్రజల్లో కలిసిపోయే విధానాన్ని పార్టీలో ప్రారంభించిన ధీరోదాతులు, ప్రజా సేవకులు పోరాట యోధులు సుందరయ్య అని కొనియాడారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం నిర్మించాలని పట్టుదలతో అన్ని వర్గాలని కలుపుకొని ప్రజా ఉద్యమాల్ని సమైక్య భాషా ప్రయోక్త రాష్ట్రాన్ని ఏర్పాటుకు పనిచేసారని ఇప్పటికీ సుందరయ్య బాటే ఆంధ్ర రాష్ట్రానికి నేటికీ అది అనుసరణీయం అని అన్నారు. పువ్వు పుట్టగానే పరిమళించి నట్లు ఐదు సంవత్సరాల వయసులోనే తన గ్రామంలోని కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని, సహపంక్తి భోజనాల్లో దళితులు నిమ్న జాతులకు వేరేగా పెట్టడాన్ని తన ఇంటి నుండే తిరుగుబాటు చేశారని, వారితో కలిసే భోజనం చేశారని, అప్పటినుండే పోరాట పందాను ఎంచుకొని భారత దేశంలో ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమాన్ని, సిపిఎం పార్టీ నిర్మాణాన్ని చేపట్టారన్నారు. ప్రజలకు సేవ చేయటమే విప్లవకారులు వృత్తిగా ఉండాలని సుందరయ్య కోర్కె అని దానిని మనమంతా అమలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సభకు ముందు సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు కార్యకర్తల సమక్షంలో జెండా ఎగుర వేశారు. దేశంలో రాష్ట్రంలో పోరాడే ఎర్రజెండాను, పోరాట పందాలు ప్రజలకు నేర్పారని, కమ్యూనిస్టుల్లో శత్రువుకు లొంగుబాటు, మితవాదాన్ని, పార్టీ నిర్మాణ రాహిత్యాన్ని వ్యతిరేకిస్తూ పోరాడారని, సిపిఎంను దేశంలో రాష్ట్రంలో పెంపొందించారని పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు బంకురు సూరిబాబు, రెడ్డి శ్రీదేవి, సంచాన ఉమా, కృష్ణ సంఘాల నాయకులు, లాయర్ ఎం. వెంకట్రావు, పి. రాము, వరలక్ష్మి, భాషా, జి. సింహాచలం, కె. రామస్వామి, లక్ష్మణరావు, బలరాం తదితర నాయకులు పాల్గొన్నారు.

రాజీనామా చేసిన వాలంటీర్ల భవితవ్యమేమిటి..?

వైసిపి ప్రభుత్వం వస్తే వారు సేఫ్. ..లేకుంటే.?

విశాలాంధ్ర-కొత్తూరు : వైసిపి అధినేత, సిఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి అధికారంలోకి తేవాలన్న లక్ష్యం తో తమ పోస్టులకు రాష్ట్రంలో కొన్ని వేల మంది వాలంటీర్లు తమ పోస్టులు కు రాజీనామాలు చేశారు. చాలామంది ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ఇలా రాజీనామాలు చేసిన వారి పోస్టులకు ఢోకా లేదు. ఒకవేళ టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే. ఇలా రాజీనామాలు చేసిన వారి స్థానంలో. వారికి అనుకూలంగా ఉన్న వారినే వాలేంటర్లుగా నియమించే అవకాశం ఉంది. కొత్తూరు మండలం లో మొత్తం 424 మంది గ్రామ వాలంటీర్లు న్నారు ఇందులో 198 మంది వాలంటీర్లు తమ పోస్టులకు రాజీనామాలు చేసి వైసిపి పార్టీకి ఎన్నికల ప్రచారం లో పనిచేశారు మరి రాజినాలు చేసిన గ్రామ వాలంటీర్ల భవిష్యత్తు ఏమిటో వేచి చూడాలి.

విధ్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు

విశాలాంధ్ర-పలాస: విధ్యార్థులు ప్రణాళిక బద్దంగా చదువు కోవాలని, ఒత్తిడికి లోను కావద్దని ప్రముఖ వైద్యులు టి బాలకృష్ణ, తెప్పల ఆనందరావు, మట్ట ఖగేశ్వరరావు అన్నారు.ఆదివారం పలాస మండలం నీలాపతి గ్రంధాలయం ఆవరణలో ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక 22వ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. యు వి వి అధ్యక్షులు ఇసాకోటి జోగారావు మాస్టారు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ విధ్యార్థులు ఎంతో మంది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించక పోతే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అలా చేసుకోవడం ద్వారా తల్లిదండ్రుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోతుందన్నారు. ఉద్దాన ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ సామాజిక మార్పు తీసుకురావాలని సంకల్పంతో ఉపాధ్యాయులు విద్యవంతులు చేసిన కృషి చాలా గొప్పదని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఇటువంటి విద్యాభివృద్ధి వేదికలు తాము ఎక్కడా చూడలేదని 22 సంవత్సరాల నుండి చేస్తున్న కృషి చాలా గొప్పదని కొనియాడారు. సంస్థకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. పిల్లలు కష్టపడి చదివితే ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఉద్యోగ పదవి విరమణ చేసిన దుమ్ము శంకరరావు మాస్టారు, సాహుకారి వల్లభరావు మాస్టర్, బద్రి కూర్మా రావు మాస్టర్, లండ జగన్నాథం పెద్దింటి శశిధర వర్మకు సన్మానం చేయడం చేశారు. అనంతరం పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువివి ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, గౌరవ అధ్యక్షులు బి ఓంకార్, గౌరవ సలహాదారులు కె ప్రకాష్ రావు, టి వాసుదేవరావు, కే సుధాకర్, కామేశ్వరరావు, తంగుడు ఖగేశ్వరావు, తామాడ రామారావు, పోతనపల్లి బాలరాజు, జనగా సీతారామయ్య, కుత్తుం వినోద్, కుత్తు%శీ% ప్రసాద్, పోతనపల్లి మాధవరావు, పాలిన కృష్ణారావు ,సైనీ మధు, పి సరోజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం... గౌరవ అధ్యక్షులు కుత్తుం ప్రకాష్ రావు, అధ్యక్షులుగా బొమ్మాలి శివ, ఉపాధ్యక్షులు పోతనపల్లి గీతమ్మ, ప్రధాన కార్యదర్శి గోరకల లోకేశ్వరరావు, ఉప కార్యదర్శి యంపల్ల కామేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి జీనగ సీతారామయ్య, సహాయ కార్యదర్శి కుత్తుం ప్రసాద్, అకాడమిక్ సెల్ కన్వీనర్ కుత్తుం వినోద్, గ్రంథాలయ కన్వీనర్ పాలిన కృష్ణారావు, గ్రంథాలయ సహాయ కన్వీనర్ తామాడ మహేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ దున్న సోమేశ్వరరావు, స్పోర్ట్స్ కార్యదర్శి సైని మధు, ఆడిట్ కమిటీ సుబుద్ధి సంతోష్ కుమార్, గ్రంథాలయ కమిటీ సభ్యులు పోతనపల్లి మాధవరావు, సహాయ ఆర్థిక కార్యదర్శి తంగుడు కగేశ్వరరావు, గౌరవ సలహాదారులు బత్తిని ఓంకారం, ఇషాకోటి జోగారావు, బొడ్డు చిన్నారావు, కుత్తుం సుధాకర్, తెప్పల వాసుదేవరావు, పోతనపల్లి బాలరాజు, కోరాడ లింగమూర్తి, మడియా వాసులను ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని నాగార్జున అగ్రికల్ పరిశ్రమ (హరినాం అక్కి వలస) చిలకపాలెంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు సిపిఎం నేతలు తోనంగి నందుడు కోరాడ అప్పన్న వివిధ సంఘాల నేతలు లింగాల రామప్పడు రమణ ఎచ్చెర్ల రాజు పాల్గొన్నారు.

ఘనంగా విజయదుర్గమ్మ ఉత్సవాలు

విశాలాంధ్ర-సోంపేట: ప్రసిద్ధిగాంచిన శ్రీ విజయదుర్గ అమ్మవారి ఉత్సవాన్ని సోంపేటకు చెందిన శ్రీ విజయదుర్గ మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపం అయిన భారీ గజముద్ధ, కాళికా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సోంపేటలో ఊరేగింపు హైలెట్‌గా నిలిచింది. మోటారు యూనియన్ సభ్యులు కుటుంబాలతో హాజరై అమ్మవారి మొక్కులను తీర్చుకున్నారు.

బారువాలో ఘనంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు

విశాలాంధ్ర-సోంపేట: మండలం, మేజర్ పంచాయతీ బారువాలో నివాసం ఉంటున్న శ్రీశయన కుటుంబీకులు పెద్ద సంఖ్యలో కలిసి గ్రామ దేవత అయిన పెద్దమ్మతల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం గ్రామంలో అమ్మవారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. బాజా భజంత్రీలు, బాణా సంచా, మేళ తాలాలతో నిర్వహించిన ఊరేగింపు బారువతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రీశయన వీధులన్నీ విద్యుత్ అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. బారువ శ్రీశయన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎవరి లెక్కలు వారివే...!

- బూతుల వారి అంచనాలలో నేతలు
- లోన గుబులు బయట గాంభీర్యం
- ఉత్కంఠలో నేతలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : సార్వత్రిక ఎన్నికలు ప్రక్రియ పూర్తయి నప్పటికీ ఓట్లు అంచనా లలో ఎవరికి వారే సమాలోచనలు చేసుకుంటు న్నారు. గతంలో ఎన్నికలంటే ఓటింగ్ సొంత పూర్తి అయిన వెంటనే సరాస రిగా అంచనాలు గమ నించేవారు. ఈసారి ఎన్నికల్లో ఓటర్ నాడి గమ నించడంలో వైద్య కార్యకర్తలు పట్టు తప్పుతున్నారు. ఒకరకంగా వారి పార్టీ నేతలు అందించిన తాయిలాల తో ఓట్ల శాతాన్ని పసిగడుతున్నారే గాని ఖచ్చితమైన సర్వేను ఎవరు కూడా చెప్పలేక తున్నారు. మండ లాల వారీగా పెరిగిన ఓటింగ్ శాతాన్ని బట్టి ప్రధాన పార్టీల అభ్యర్థులు లెక్కిం చడంలో తడ బడుతున్నారు. ఎన్నిక ల పూర్తి అయినప్పటికీ కౌంటింగ్ ప్రక్రియ ఆలస్యం కావడంతో నేతల్లో ఉత్కంఠ రోజురోజుకీ పెరిగిపోతుంది. కౌంటింగ్ తేదీ దగ్గర పడుతుండ టం తో ఆ ఉత్కంఠ తట్టుకునే ప్రయత్నం లో నేతలు ఉన్నారు. మనశ్శాంతి కోసం దైవ దర్శనాలు చేస్తున్నట్లు తెలిసింది. పొందూరులో అధిక శాతం ఓట్లు పోలైనప్పటికీ ప్రతిపక్ష టీడీపీ పార్టీ అధిక శాతం ఓట్లు రాబట్టుకొని తన ప్రాబల్యాన్ని చాటుకొని దిశలో ఉన్నారు. వైసిపి మాత్రం తమ పార్టీ లో టికెట్ ఆశించి స్వతంత్రంగా పోటీ చేసిన గాంధీ అదే మండలానికి చెంది న వారు కావడంతో ఏ వర్గానికి చెంది న ఓట్లను చీల్చుతారు అన్న భయాం దోళన ఆ పార్టీలో ఉంది. నిజానికి వైసిపి గాంధీ రూపంలో కొంత ఓటు బ్యాంకు ను కోల్పోవలసి వస్తుందని రాజకీయ నిపుణులు తెలుపు తు న్నారు. అలాగే సరుబుజ్జిలి మండ లానికి వైసిపి గత మెజారిటీని నిలు పుకొనేందుకు ఎక్కించగా టిడిపి ఓటర్లను తమ వైపు చెప్పుకునే యత్నం లో సఫలీకృతులైనారని చెప్పవచ్చు. ఆముదాలవలస పట్ట ణం మండలం మొత్తంగా పోలైన ఓట్ల శాతాన్ని బట్టి ఎవరికి వారు అంచ నాలు రూపొందించుకుంటున్నారు. ఓటర్లు మాత్రం గుమ్మనంగా ఉన్నా రు. ఇరువురి వద్ద థాయిలాండ్ అందుకున్న నేపథ్యంలో వారు ఎవరి వైపు మొగ్గు చూపడం లేదు. దీంతో ఓటర్ నాడీ పట్టుకోవడంలో అత్యంత సన్నిహితుల సైతం విఫలమ వుతు న్నారు. దీంతో నేతలు పై పైన మేక పోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నప్ప టికీ లోలోన మాత్రం టెన్షన్ తో రగిలి పోతున్నారు. బూతులు వారీగా ఎవ రెవరు ఎన్ని అంచనాలు వేసుకు న్న ప్పటికీ తక్కువ మెజారిటీతోనే నెగ్గు తారన్న విషయం నేతల మనసుని కుంగ తీస్తుంది. పార్టీ శ్రేణులు మాత్రం నేతల గాంభీర్యంతో బెట్టింగ్ కట్టేందు కు సాహసిస్తున్నారు. ఇది ఎలా ఉండ గా మండలాల్లో గ్రామాల్లో వార్డులలో వచ్చే ఓట్లు ఇరు వర్గాల వారికి సిరి సమానంగా ఉంటాయని ఒక ఆలో చనకు నేతలు వచ్చారు. అయితే పోస్టల్ బ్యాలెట్ లో వచ్చే ఓట్లతో నెగ్గుతామనే ఆలోచనలోకి వచ్చారు. సచివాలయ సిబ్బంది అంగన్వాడీలు కొంతమంది ఉపాధ్యాయులు తమకే ఎక్కువ శాతం ఓట్లు వేశారని వైసిపి భావిస్తుండగా, సచివాలయం సిబ్బంది సైతం ఎక్కువ శాతం మాకే వేశారని టిడిపి శ్రేణులు ధీమా గా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ జూన్ 4వ తేదీన ఈ ఉత్కంఠకు తెరపడ నుంది.

దారాలమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ ఘాట్ రోడ్డులో కొలువై ఉన్న దారాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సార్వత్రిక ఎన్నికల ముగియడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ పార్టీలకు చెందిన భక్తుల కార్యకర్తలు, భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి భారీగా బారులు తీరారు. త్వరలో పాఠశాలలు, కళాశాలలు త్వరలో ప్రారంభమౌతున్న తరుణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అమ్మవారిని దర్శించుకోవడానికి భారీగా క్యూ కట్టారు.

జీడి గిట్టుబాటు ధరపై ఉద్యమం ఉదృతం

విశాలాంధ్ర-పలాస: జీడి పిక్కలు 80 కేజీ ల బస్తాకు 16 వేలు మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాలు ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనారి మోహనరావు, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్ అన్నారు. ఆదివారం కాశీబుగ్గ సిఐటియు కార్యాలయంలో జీడి రైతు కృష్ణారావు అధ్యక్షతన జీడి గిట్టుబాటు ధర పై జీడి రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది పంట కాలంలో వర్షాభావ పరిస్థితిలో తీవ్ర పంట నష్టం వాటిల్లిందని, జీడి రైతులకు వాతావరణ భీమా అమలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో వివిధ పార్టీలు జీడి రైతులకు ఇచ్చిన హామీలను నూతన ప్రభుత్వం ఏర్పడే దాకా జీడి రైతులు అరకొరగా పండిన తమ పిక్కలను ధర నిర్ణయించ కుండా, బదులుగా దళారులకు అమ్మకూడదని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో టి భాస్కరరావు, కె గురయ్య, అంబటి రామకృష్ణ, యం బాలానందం, టి సురేష్, బి మధు, వై జోగారావు, అర్జి దానేసు, పి ప్రకాష్, కె రాజారావు,ఎన్ గణపతిలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఏపీ ఈ ఏపీ సెట్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహిస్తున్న ఏపీ సెట్ 2024 కొనసాగుతోంది జిల్లాలోని శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల కోర్ టెక్నాలజీస్ ఐటమ్ లలో జేఎన్టీయూ కాకినాడ పర్యవేక్షణలో ఈ పరీక్షలు ఆన్లైన్ విధానములు జరుగుతున్నాయి శివాని ఇంజనీరింగ్ కళాశాలలో 230కు 224 మంది శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో 177కు 171 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలు ఈనెల 23వ తేదీ వరకు జరుగుతాయి.

త్రినాధస్వాములు వైశాఖంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - హిరమండలం: మండలం లోని అంబావిల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ త్రినాధస్వాములకు వైశాఖ మాసం రెండో అది వారం కావడం తో ఆదివారం వేకువ జాము నుంచే భక్తులు క్యూ కట్టి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతీ యేటా వైశాఖ మాసం 4 ఆదివారాలు శ్రీకాకుళం జిల్లా లోని నలు మూలలు నుంచి, పక్క నున్న పర్లాఖీ మిడి నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని పురోహితులు రాధా కృష్ణ పండా, మణి కంట పండా లు తెలిపారు. అంబావిల్లి గ్రామం ఆదివారం భక్తులు తో కిట కిట లాడింది. ఎటువంటి అవాంఛ నీయసంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు గట్టి బందో బస్తు నిర్వహించారు.